ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
బుధవారం 4 జూన్ 2025 | కరీంనగర్


# నిర్భయంగా సంప్రదించండి

- వాట్సాప్ నెం. 8712656425కు ఫిర్యాదు చేయండి
- మహిళలు పని చేసే ప్రదేశాల్లోకి వెళ్లి షీటీం అవగాహన
- మహిళలను వేధిస్తున్న పోకిరీలపై 9 కేసులు
- రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గితే




**ప్రజానావ, సిరిసిల్ల :** విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బి గితే భరోసా ఇచ్చారు. జిల్లాలో షీటీమ్ బృందం కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థినిలకు గ్రామాల్లో పని చేసే ప్రదేశాల్లో మహిళలకు ర్యాగింగ్/ఈవ్‌టీజింగ్/పోక్సో/షీటీమ్స్/మహిళా చట్టలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. మే నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 3 ఎఫ్ఐఆర్‌లు, 6 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారన్నారు. మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం ఉండాలని సూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లో గానీ, మరెక్కడైనా లైంగిక వేధింపులకు గురవ్వుతున్నా.. ర్యాగింగ్ లాంటి వేధింపులు ఎదుర్కొంటున్నా.. మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు, పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.



## సాగులో మెలుకువలు పాటించాలి

**ప్రజానావ, నేరడిగొండ :** పంటల సాగులో వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మేరకు రైతులు మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని ఆదిలాబాద్ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ మంజులత అన్నారు. నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని 43 రెవెన్యూ గ్రామాల్లో ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ముగ్గురు రైతుల చొప్పున ఎంపిక చేసుకొని, వారికి ఆదిలాబాద్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో కంది, పెసర పంట విత్తనాలు మూడు కేజీల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధనా స్థానం ద్వారా సేకరించుకొని సాగు చేసేటప్పుడు కొన్ని మెలుకువలు పాటిస్తే ముఖ్యంగా పెసర మినుము కంది లాంటి స్వపరాగ సంపర్కం జరిగే పంటల్లో అదే విత్తనాన్ని కనీసం రెండు మూడు సంవత్సరాలు వరకు వాడుకోవచ్చు అని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ విత్తన సంచులను ఇతర రకాల విత్తనాలతో కలపకుండా మంచి నాణ్యమైన విత్తనాన్ని సాగు చేసి ఇతర రైతులకి అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలోవిస్తరణ అధికారులు సౌజన్య స్వర్ణలత అపర్ణ శ్యామ్, రైతు సోదరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి

20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు

కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**ప్రజానావ, ఇల్లంతకుంట:** భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇల్లంతకుంట మండలం లో ముస్కానీపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 7 వేల లైసెన్సెడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారూఖ్ , సంబంధిత అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించాలి

మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి




**ప్రజానావ, సిరిసిల్ల:** విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలి– చదువుల్లో అంతరాలు పోవాలి అనే నినాదంతో తెలంగాణ పౌరస్పందన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ సిరిసిల్ల చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రభుత్వం తో పాటు ప్రజలపై కూడా ఉందన్నారు.ప్రాథమిక పాఠశాలలో ప్రిప్రైమరీ తరగతులను ప్రారంభించాలని, తరగతి గదికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పౌరస్పందన వేదిక ఉపాధ్యక్షురాలు మంగ, కార్యవర్గ సభ్యులు నాగమణి, టిఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మన మూర్తి, టిఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు,జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు,కోశాధికారి అంబటి రమేష్,కార్యదర్శులు పాముల స్వామి,కొత్వాల్ ప్రవీణ్,తిరుపతి జాదవ్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు రామరాజు, జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్ పాల్గొన్నారు.



## విధులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**ప్రజానావ, నేరడిగొండ :** ఆశ వర్కర్స్ తమ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వైద్యాధికారి సద్దాం హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో సమీక్షసమావేశం నిర్వహించి ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆశలు గ్రామల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలను చైతన్య పరుచాలని సూచించారు. గర్భిణులు తమ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుపుకునేలా అవగాహన కలిపించాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ఈఓ ఓవర్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, స్వర్ణలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంకితభావంతో సేవలందిస్తే గుర్తింపు



**ప్రజానావ, జైనూర్ :** ప్రభుత్వ ఉద్యోగులు వెదువుల పట్ల అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటస్వామి అన్నారు. పదవి విరమణ పొందిన కెరమెరి మండల ఏఈఓ అఖిల్ కు మంగళవారం జైనుర్ మండల కేంద్రంలోని కేరళ గ్రామర్ పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకటస్వామి మాట్లాడుతూ అఖిల్ శాఖ పరంగా మంచి సేవలు అందించారని కొనియాడారు. పదవి విరమణ పొందినందుకు రానున్న రోజుల్లో కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్(యూ), లింగాపూర్, కెరమెరి మండలాల ఏఓలు ఆనంద్, ఉగేందర్, సంజయ్, ఏటీఎం శ్రీనివాస్, ఏఈఓలు శేఖ్ ఖలీల్, రాజేందర్, మధు శేఖర్, రాము, స్వేత ప్రభావతి, మూడు మండలాల ఏఈఓలు పాల్గొన్నారు.

## సంత్ కబీర్ జాతీయ పురస్కారానికి సుకుమార్ పేట్కులే ఎంపిక

**ప్రజానావ, ఆదిలాబాద్:** సంత్ కబీర్ దాస్ జయంతి సందర్భంగా జూన్11న మహారాష్ట్రలో ని నాగపూర్‌లో క్రాంతికారి సంత్ కబీర్ గ్రంథా లయ సమితి ఆధ్వర్యంలో సంత్ కబీర్ మెగా ఫెస్టివల్ 2025 జరగనున్నది. ఇందులో భాగం గా సాహిత్య సామాజిక రంగంలో దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న 20 మందిని "సంత్ కబీర్ జాతీయ పురస్కారాలు 2025"లకు ఎంపిక చేయగా, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవే త్త, బహుభాషా కవి, హిందీ స్కూల్ అసిస్టెంట్, హిందీ భాషా సేవా సమితి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, అఖిల భారతీయ మాలి మహా సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే ఎంపికైనట్లు నిర్వాహకులు, సంత్ కబీర్ గ్రంథాలయ అధ్యక్షుడు ప్రదీప్ ఫుల్జలే తెలిపారు. ఈ నెల 11న నాగపూర్ లోని కామ టిలో బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. ఎంపికైన వారికి నేపాల్ దేశ ఆరో గ్యశాఖ మంత్రి శత్రుఘ్న ప్రసాద్ సింగ్, సావిత్రిబాయి పూలే వంశీయులు దిలీప్ గణపతి నేవసే పాటిల్ సాతారా అవార్డులు అందజేస్తారన్నారు. ఈ అవార్డు ఎంపికైన సుకుమార్‌ను బహుభాషా కవి ప్రముఖ సాహితీవేత్త మధు బావల్కర్, హిందీ భాషా సేవా సమితి సభ్యులు, మాలి మహా సంఘం నేతలు రాగి సాంబన్న, ప్రధాన్ భాస్కర్, చంద్రశేఖర్ అంబేకర్, జావేద్ అలీ, దత్తాత్రేయ ద్రోణాలే తదితరులు అభినందనలు తెలిపారు.

## రైతులకు విత్తన కిట్ల పంపిణీ



**ప్రజానావ, తాండూర్:** రైతులకు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపల్లి రైతు వేదిక వద్ద విత్తనాల కిట్లను (వరి, పెసర) విత్తనాలను ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున అందజేసినట్టు తాండూర్ మండల వ్యవసాయాధికారి కే సుష్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రవీందర్ రెడ్డి, తాండూర్ మండల అధ్యక్షులు ఎండీ ఈసా, మాజీ జడ్పీటీసీ ఎస్ బానయ్య, మాజీ ఎంపీటీసీ ఎస్ శంకర్, కాంగ్రెస్ నాయకులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శంకర్, ధనలక్ష్మి, వసుధ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన ఉత్పత్తి విత్తనాలను పంపిణీ



**ప్రజానావ, బెల్లంపల్లి:** తెలంగాణ వ్యవసాయ శాఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వేమనపల్లి రైతు వేదికలో నాణ్యమైన విత్తన ఉత్పత్తి కొరకు మండల మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్ కుమార్, వ్యవసాయ శాస్త్రవేత్త నాగరాజు,వ్యవసాయ ఆదికారి వీరన్న, కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ లు రుక్సానా, హెస్బిబా, నాయకులు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గాలి మధు, తోకల రాంచందర్, కుర్రు వెంకటేష్, ఒడిలా రాజన్న, ఆవుల మారి పున్నం, మధుసూదన్, కుబిడే కిష్టయ్య, కొండూ శ్రీకాంత్ తిరుపతి రెడ్డి, వినోద్ రెడ్డి, ఆలం లక్ష్మణ్, బొద్దున శంకర్ భగవంతురావు, దొబ్బల సంతోష్, కొమురం రమేష్, ఇగురం జగన్, కొట్రంగి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

